Nava Telangana Dt 30/05/16

# 'హైదరాబాద్ గ్రోవింగ్ గ్లోబల్'కు గుర్తింపు

- కేటీఆర్ పర్యటనలో పలువురికి అందజేత
- పుస్తక రచయిత మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



నవతెలంగాణ - సిటీబ్యూరో

హైదరాబాద్ గ్రోవింగ్ గ్లోబల్ పుస్తకాన్ని మంచి గుర్తింపు లభిస్తోంది. విశ్వనగరంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న తీరును హైదరాబాద్ గ్రోవింగ్ గ్లోబల్ పుస్తకం వివరిస్తోంది. ఈ మధ్య నగరాన్ని సందర్శించిన ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌కు ఈ పుస్తకాన్ని సీఎం కేసీఆర్ అందజేశారు. యూఎస్ పర్యటనలో ఉన్న మున్సిపల్ మంత్రి కేటీఆర్ కూడా పలు బహుళజాతి కంపెనీల సీఈఓలకు అందజేస్తున్నారు. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ కలికొంద్రికి కూడా మంత్రి కేటీఆర్ అందజేశారు. ఇంతటి ప్రాముఖ్యతను సంతరించుకున్న ఈ పుస్తక రచయిత ఎవ్వరనుకుంటున్నారా..? హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి హైదరాబాద్ గ్రోవింగ్ గ్లోబల్ పుస్తకాన్ని రచించారు.

హైదరాబాద్ గ్రోవింగ్ గ్లోబల్ పుస్తకంలో హైదరాబాద్ దిన దిన అభివృద్ధి చెందుతున్న తీరును విశ్లేషించారు. సంస్కృతీ, సాంప్రదాయాలు, పండుగలు, నగర వాతావరణం హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు ఇనుమడింపజేస్తున్న తీరును వివరించారు. ఆర్ట్ థియేటర్, ఫ్యాషన్, సినిమాలు, క్రీడలు, అంతర్జాతీయ సదస్సులు ఇలా అనేక అంశలలో భిన్నంగా ఉండటాన్ని తెలిపారు.